క్లుప్తంగా

విమాన ప్రమాదం బాధాకరం : రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు: అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురికావడం బాధాకరమైన సంఘటన అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

నేడు చెర్వుగట్టులో దుకాణాలకు టెండర్‌లు

నార్కట్‌పల్లి : చెర్వుగట్టు గ్రామ పంచాయతీ పరిధిలో షాపులకు శుక్రవారం టెండర్‌లు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఉమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి గీతాంజలి ఒక ప్రకటనలో తెలిపారు. షాపు నంబర్ 3, 4, 9 లకు లక్ష రూపాయలు, 16, 17, 18, 19, 20 నంబర్ల షాపులకు రూ.60 వేల డిపాజిట్ చెల్లించి టెండర్‌లో పాల్గొనాలన్నారు.

'భవిత' పిల్లలకు కలర్ పెన్సిల్స్ అందజేత

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని భవిత పాఠశాలలోని పిల్లలకు గురువారం మండల ప్రత్యేక అధికారి చరితరెడ్డి కలర్ పెన్సిల్స్, పెట్ బోర్డులను సొంతంగా అందజేశారు. అనంతరం అంగన్‌వాడీ పాఠశాలలో అమ్మమాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమేష్, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి ఉన్నారు.

'ఆక్రమణదారుడిపై చర్యలు తీసుకోవాలి'

రామగిరి(నల్లగొండ): తమ భూమిని ఆక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని నల్లగొండ పట్టణానికి చెందిన గార్లపాటి భూపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నల్లగొండ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ మండలం జి. చెన్నారంలో 3 ఎకరాల భూమిని తాము కొనుగోలు చేశామని, పట్టాదారు పాస్ పుస్తకం ఉందన్నారు. ఆ భూమిని ఆనుకుని ఉన్న కంచర్లకుంట్ల వెంకట్‌రామిరెడ్డి హద్దురాళ్లను తొలగించారన్నారు. కనగల్ ఎస్‌ఐ అండతో భూమిలోకి రానివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని ఎస్పీని కోరారు.

ఎంపీడీఓకు వినతి

మర్రిగూడ: మండలంలోని దామెరభీమనపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు గురువారం ఎంపీడీఓ జి.మునయ్య, ఎంపీఓ రవికుమార్‌ను కలిసి విన్నవించారు. వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని వివరించారు.

నూతన కమిటీ నియామకం

కట్టంగూర్: టీడీపీ మండల నూతన కార్యవర్గాన్ని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాతాకుల అంజయ్య గురువారం ప్రకటించారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బూరుగు తిరుమలేష్, శ్రీపాద నందకుమార్, ఉపాధ్యక్షులుగా దెందె సైదులు, కోశాధికారిగా నిమ్మనగోటి సత్యనారాయణ, కార్యదర్శులుగా గోపగాని వెంకన్న, కడమంచి వెంకటేషం, సహాయ కార్యదర్శులుగా గాజుల భిక్షం, నిమ్మనగోటి యాదయ్య నియమితులయ్యారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

నల్లగొండ టౌన్ : పట్టణంలోని ఎఫ్‌సీఐ ఫంక్షన్ హాల్లో ఈ నెల 15,16 తేదీల్లో నిర్వహించనున్న నల్ల గొండ నియోజకవర్గ సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ హాషం, గుండాల నరేష్, ఎండీ సలీం, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నర్సింహ, దండెంపల్లి సరోజ, కోట్ల అశోక్‌రెడ్డి, పి.మధుసూదన్‌రెడ్డి, పాక లింగయ్య, లింగమ్మ, అశోక్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


నగదు అందజేస్తున్న గ్రామస్తులు

శాలిగౌరారం: తుడిమిడి గ్రామానికి చెందిన శ్రీలోజు లింగాచారి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. నిరుపేద అయిన లింగాచారి కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉండాలనే ఉద్దేశంతో గ్రామస్తులు సేకరించిన రూ.35 వేల ఆర్థిక సహాయాన్ని గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో చెవుగోని శంకర్‌గౌడ్, బండారు శేఖర్, బండి యాదగిరి, కొడిమల శంకర్, గండం వీరయ్య, రాజశేఖర్, గణేశ్, సాయిలు పాల్గొన్నారు.

గోదల రంగమ్మకు నివాళి

కట్టంగూర్: మండలంలోని పందెనపల్లి గ్రామంలో స్వాతంత్య్ర సమరయోధురాలు గోదల రంగమ్మ 13వ వర్ధంతిని గురువారం గ్రామస్తులు, కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గోదల పురుషోత్తంరెడ్డి, కుభం తారకమ్మ, గద్దపాటి తారకమ్మ, బండారు ఊర్మిళ, కుభం శ్రీనివాస్‌రెడ్డి, బండ అంజిరెడ్డి, గోదల జ్యోతి, గజ్జి రాములు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణం ప్రారంభమయ్యేనా!

- నిధులు మంజూరైనా ప్రారంభం కాని పనులు
- వాగు పారితే రాకపోకలు బంద్
- ఇబ్బందులు పడుతున్న సోలిపురం గ్రామ ప్రజలు


మోకాలి లోతు వాగు నీటిలో సోలిపురం నుంచి మునుగోడుకు వెళ్తున్న ప్రజలు (ఫైల్)

మునుగోడు: మండలంలోని సోలిపురం గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ గ్రామ ప్రజలు మునుగోడు మండల కేంద్రానికి రావాలంటే కాలినడకన రావాల్సిందే. వానాకాలంలో గ్రామ శివారులో వాగు పారితే రాకపోకలు నిలిచిపోతున్నాయి. వాగుపై వంతెన నిర్మించాలని ఆ గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులకు, మంత్రులకు, ఎమ్మెల్యేలకు అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది.

రూ. 2.79 కోట్ల నిధులు మంజూరు

సోలిపురం గ్రామ ప్రజల వినతుల మేరకు మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా 2023 అక్టోబర్ మాసంలో వాగుపై వంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.79 కోట్ల నిధులు మంజూరు చేసింది. నిబంధనల ప్రకారం 73 మీటర్ల పొడవు, 7.5 మీటర్ల వెడల్పుతో వంతెన నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అయితే నిధులు మంజూరైన వెంటనే పనులు చేపట్టేందుకు టెండర్ పిలవకపోవడంతో ఆ గ్రామ ప్రజలు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని పలుమార్లు కలిసి వంతెన నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చొరవ చూపాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే.. అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి గత మే మాసంలో టెండర్ పిలిపించగా ఓ కాంట్రాక్టర్ టెండర్ దక్కించుకున్నాడు. కానీ నేటికి అగ్రిమెంట్ చేసుకోలేదు.

542 మంది జనాభా..

సోలిపురం గ్రామంలోని 114 ఇళ్లలో దాదాపు 542 మందికి పైగా నివాసం ఉంటున్నారు. ఆ గ్రామం గాంధీసాగర్ చెరువుకు ఆనుకుని ఉంది. ఆ చెరువులోకి వచ్చే నీరు వాగు లోనుంచే వెళ్లాలి. వర్షాలు కురిసిస్తే చాలు వాగు పారుతుంది. అంతేకాదు చెరువు నిండితే ఆ వాగులో నీరు దాదాపు 3 నెలల పాటు నిల్వ ఉంటుంది. ఆ సమయంలో ఆ దారి వెంట ప్రజలు రాకపోకలు నిర్వహించడం కష్టంగా మారుతోంది. మట్టి రోడ్డు కావడంతో రోడ్డంతా బురదమయంగా మారి కనీసం కాలి నడకన కూడా గ్రామంలోకి వెళ్లలేని పరిస్థితి నెలకొంటుంది. దీంతో ప్రజలు ఆ గ్రామం నుంచి నాలుగు కిలోమీటర్ల దూరం ఉన్న మునుగోడు మండల కేంద్రానికి చండూరు మండలం బోడంగిపర్తి గ్రామం మీదుగా నడవాల్సి వస్తోంది. సంబంధిత అధికారులు, స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని వంతెన నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

త్వరగా వంతెన పనులు ప్రారంభించాలి



మా గ్రామ వాగుపై వంతెన నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలి. మా గ్రామం నుంచి మునుగోడుకు వెళ్లే దారిలో వాగు ఉండడంతో వర్షాకాలంలో రాకపోకలు జరపలేకపోతున్నాం. ఉప ఎన్నిక సమయంలో వంతెన నిర్మిస్తామని అప్పటి మంత్రులు హామీ ఇచ్చారు. గత ఎన్నికల ముందు శంకుస్థాపన కూడా చేశారు. కానీ నేటికీ పనులు ప్రారంభించలేదు.

–నకరకంటి యాదయ్య, సోలిపురం

అగ్రిమెంట్ చేయించి పనులు ప్రారంభిస్తాం

సోలిపురం వాగుపై వంతెన నిర్మాణానికి రూ. 2.79 కోట్లు మంజూరయ్యాయి. వంతెన నిర్మాణానికి మే మాసంలో టెండర్ పిలువగా ఒక కాంట్రాక్టర్ పనులు దక్కించుకున్నాడు. వారం, పది రోజుల్లో అగ్రిమెంట్ చేసుకుని పనులు మొదలుపెడతామని కాంట్రాక్టర్ చెబుతున్నాడు. సాధ్యమైనంత త్వరలో అగ్రిమెంట్ చేయించి వంతెన నిర్మాణ పనులు ప్రారంభిస్తాం.

–మనోహర్, ఐబీ ఈఈ

బాలికలకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్



మాట్లాడుతున్న జడ్జి మంజుల సూర్యవర్

నకిరేకల్: బాలలకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని నకిరేకల్ సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవా కమిటీ చైర్ పర్సన్ కుమారి మంజుల సూర్యవర్ అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం నకిరేకల్‌లోని జెడ్పీ హైస్కూల్‌లో మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 14 ఏళ్లు నిండని బాల బాలికలు ఎక్కడా పని చేయడానికి వీలు లేదన్నారు. బాలలతో పనులు చేయించుకునే వారిపై శిక్షలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. సదస్సులో ఎంఈఓ మేకల నాగయ్య, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం సత్యవతి, న్యాయవాదులు బిచేనేపల్లి ప్రకాష్‌రావు, కొండ యాదగిరి, దొడ్డ సోమయ వెంకన్న, నాగరాజు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని పట్టించుకోని ప్రభుత్వం

నల్లగొండ టౌన్ : రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా గాడితప్పిందని, విద్యారంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు ఆరోపించారు. గురువారం నల్లగొండ పట్టణంలో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గురుకులాలు, పాఠశాలలు, కళాశాలలు , సంక్షేమ వసతి గృహాల్లో అనేక సమస్యలు తిష్టవేశాయన్నారు. వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆకారపు సుదర్శన్, ఖమ్మంపాటి శంకర్, కుర్ర సైదానాయక్, కోరె రమేష్, బుడిగ వెంకటేశ్, రవీందర్, కిరణ్, జగదీష్, జగన్, వీరన్న, సైఫ్ పాల్గొన్నారు.

ఆస్పత్రిలో పండ్లు పంపిణీ

నల్లగొండ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దుబ్బాక నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. పానగల్లు ఛాయా సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ, నిర్మల హృదయ భవన్ మానసిక ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పానగల్‌లోని చారుమతి చైల్డ్ కేర్ అనాథాశ్రమంలో చిన్నారులతో కేక్ కట్ చేయించి అన్నదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో నల్లగొండ మండల మాజీ వైస్ ఎంపీపీ, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు జిల్లపల్లి పరమేష్, ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్, చర్లపల్లి గౌతమ్, పగిళ్ల శివ, మనిమద్దె పరమేష్ రాజ్, మర్రి మదన్, కాటబోయిన యాదగిరియాదవ్, దున్న కొండల్, యశ్వంత్, సందీప్, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు


కనగల్ : ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న నాయకులు వెంకట్‌రెడ్డి, రాజిరెడ్డి

కనగల్: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని దర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఆర్టీఏ మెంబర్ కూసుకుంట్ల రాజిరెడ్డి అన్నారు. గురువారం దర్వేశిపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం

కనగల్ : మండలంలోని పగిడిమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మాజీ సర్పంచ్ గోలి నర్సిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఇడుకుళ్ల రవీందర్, తాన్‌దార్‌పల్లి శ్రీనివాస్, సింగం సత్తయ్య, సుంకిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, సత్తిరెడ్డి తదితరులున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల స్థలాల పరిశీలన

చిట్యాల: మండలంలోని వట్టిమర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల స్థలాలను హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్ గురువారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరై ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. అనంతరం వర్మీ కంపోస్ట్ షెడ్లను పరిశీలించారు. జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన బడిబాట సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ జయలక్ష్మీ, ఎంపీఓ సత్యనారాయణ, ఎంఈఓ సైదానాయక్, ఏఎంసీ చైర్మన్ నర్రా వినోద మోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పరమేష్ పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలి


మునుగోడు: ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది


గట్టుప్పల్ : చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న సీడీపీఓ లావణ్యకుమారి

గట్టుప్పల్ : రెండున్నర సంవత్సరాలు నిండిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సీడీపీఓ లావణ్యకుమారి అన్నారు. మండల కేంద్రంలో గురువారం అమ్మ మాట –అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ఆమె చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం బాలింతలు, గర్భిణులకు ఎగ్ బిర్యానీ వడ్డించారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ వెంకటమ్మ, సూపర్‌వైజర్ యాదమ్మ, పంచాయతీ కార్యదర్శి షఫీ, ఆశా కార్యకర్త వేదావతి, టీచర్స్ రమ, జయలక్ష్మి, మంజుల, ఆయా ముత్తమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

అప్పాజీపేటలో అంగన్‌వాడీ బాట

రామగిరి(నల్లగొండ): నల్లగొండ మండలంలోని అప్పాజీపేట గ్రామంలో గురువారం అమ్మ మాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కొత్తగా చేరిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ర్యాలీ

మునుగోడు: మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో గురువారం అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారులు ర్యాలీ నిర్వహించారు. ఐదేళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని చిన్నారుల తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మమత, హెచ్‌ఎం రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయుడు యుగేందర్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


మర్రిగూడ: అమ్మ మాట-అంగన్‌వాడీ బడిబాటలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు

అమ్మ మాట–అంగన్‌వాడీ బడిబాట

మర్రిగూడ: విద్యా సంవత్సరం పునః ప్రారంభ వేడుకలను గురువారం మండలంలోని దామెర భీమనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో అమ్మ మాట–అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు, గర్భిణులకు, బాలింతలకు ఎగ్ బిర్యానీ అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరావు, ఉదావత్ లచ్చిరాం, మంజులత, కొండ శ్రీను, ఫిరంగి, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మీ, మరియమ్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

నకిరేకల్ : మండలంలోని తాటికల్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, నకిరేకల్ మండల అధ్యక్షుడు బుడిగె సైదులు ఆధ్వర్యంలో గురువారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సమక్షంలో నల్లగొండలో బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మచ్చపోతులు సైదులు, కారింగు గోపి, చనగాని శ్రీను, సాగర్ల భిక్షం, రస్తాపురం యశ్వంత్, దూదిమెట్ల గణేశ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నకిరేకంటి మొగిలయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మండలం వెంకన్న, నాయకులు యానాల శ్రీనివాస్‌రెడ్డి, చనగాని రాములు, శ్రీకాంత్, దూదిమెట్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.


బీజేపీలో చేరుతున్న నాయకులు

రెవెన్యూ సదస్సులు

చిట్యాల: మండలంలో రెవెన్యూ సదస్సులు ముగిశాయి. గురువారం మండలంలోని వెలిమినేడు, చిట్యాల మున్సిపాలిటీలో రెవెన్యూ సదస్సులను అధికారులు నిర్వహించారు. ఈ సదస్సుల్లో 236 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ కృష్ణనాయక్, డిప్యూటీ తహసీల్దార్ విజయ పాల్గొన్నారు.

కట్టంగూర్ : భూ భారతి చట్టం అమలులో భాగంగా కట్టంగూర్ మండలంలోని మునుకుంట్ల, దుగినెల్లి గ్రామాల్లో అధికారులు గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. మునుకుంట్ల గ్రామంలో 115, దుగినెల్లి గ్రామంలో 66, మొత్తం 181 దరఖాస్తులను రైతుల నుంచి స్వీకరించామని డీటీ ఆలర్ట్ ఫ్రాంక్లిన్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండలంలోని చెర్వుగట్టు, అక్కెనపల్లి గ్రామాల్లో గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ రెండుగ్రామాల్లో 272 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ ఎల్.వెంకటేశ్వరరావు, నాయబ్ తహసీల్దార్ ఆర్.రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ భవాని, సీనియర్ అసిస్టెంట్ యాదయ్య, జూనియర్ అసిస్టెంట్ జాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి


చండూరు: అడిషనల్ కలెక్టర్‌కు స్వాగతం పలుకుతున్న విద్యార్థులు


నకిరేకల్ : తాటికల్‌లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న ఎంఈఓ నాగయ్య


మర్రిగూడ: మాట్లాడుతున్న ఎంపీడీఓ మునయ్య

చండూరు: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో చండూరు మండలంలోని బోడంగిపర్తి, చండూరు జిల్లా పరిషత్ పాఠశాలలను గురువారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠ్యాంశాలే కాకుండా ఆటపాటలతో మానసిక ఉత్తేజాన్ని అందించాలన్నారు. అనంతరం విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. ఆయన వెంట ఎంఈఓ సుధాకర్‌రెడ్డి, చండూరు జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం ఎడ్ల భిక్షం, పీఎస్ హెచ్‌ఎం పిల్లి యాదగిరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చండూరులోని భవిత కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ సందర్శించారు. కేంద్రం పనులు త్వరలో పూర్తిచేయాలని సూచించారు.

నకిరేకల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితా శ్రీనివాస్‌గౌడ్ కోరారు. స్థానిక జెడ్పీ హైస్కూల్లో ఆమె గురువారం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాం పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ మేకల నాగయ్య, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణి, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం సత్యవతి, వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య, ఉపాధ్యాయులు సందినేని వెంకటేశ్వరరావు, కప్పల యాదయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నకిరేకల్‌లోని భవిత కేంద్రంలో చిన్నారులకు మున్సిపల్ చైర్‌పర్సన్ రజితాశ్రీనివాస్‌గౌడ్ బిస్కెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. పాలెం, చందంపల్లి తదితర గ్రామాల్లో గురువారం ఉపాధ్యాయులు విద్యార్థులకు స్వాగత ఏర్పాట్లు చేశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు వంటల వెంకటేశ్వర్లు, కనుకుంట్ల నవీన్‌రెడ్డి, ఉపాధ్యాయులు తాటిపాముల నర్సింహమూర్తి, లింగాల నగేష్, కల్పన, అనిత తదితరులు పాల్గొన్నారు. మండలంలోని తాటికల్ గ్రామంలో ఎంఈఓ మేకల నాగయ్య విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్‌పర్సన్ పుట్ట సంతోషి, ఉపాధ్యాయులు వెంకన్న, తిరుమలయ్య, హరీష్‌చంద్ర, రాములు, సత్తయ్య, వెంకట్‌రెడ్డి, కోటయ్య, జానయ్య పాల్గొన్నారు.

మునుగోడు: వేసవి సెలవులు ముగియడంతో గురువారం మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు.

కనగల్ : మండలంలోని తేలకంటిగూడెం, పగిడిమర్రి, కనగల్, చినమాదారం, పర్వతగిరి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేసినట్లు ఏపీఎం సంకు హరి తెలిపారు.



చిట్యాల: విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న ఎంఈఓ సైదానాయక్

ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేత

చిట్యాల: మండలంలోని చిన్నకాపర్తి జెడ్పీహెచ్‌ఎస్‌లో గురువారం పాఠశాల ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు నూతన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్స్‌ను చిట్యాల ఎంఈఓ పానుగోతు సైదానాయక్ అందజేశారు. అదేవిధంగా వట్టిమర్తి గ్రామంలో బడిబాట కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

తిప్పర్తి : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని తిప్పర్తి మండల ప్రత్యేక అధికారి మార్కెటింగ్ ఏడీ ఛాయాదేవి అన్నారు. గురువారం పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో తిప్పర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆమె పాఠ్యపుస్తకాలు అందజేసి మాట్లాడారు కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నర్సింహస్వామి, అంగన్‌వాడీ టీచర్‌లు జానమ్మ, పర్విన్, మమత, నాగమణి పాల్గొన్నారు.

మర్రిగూడ: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉందని ఎంపీడీఓ జి.చినమునయ్య అన్నారు. గురువారం విద్యా సంవత్సరం పునః ప్రారంభం సందర్భంగా మర్రిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశంలో ఎంఈఓ బిట్టు శ్రీనివాస్‌తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశం అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాం అందించారు. అదేవిధంగా మండల స్పెషల్ ఆఫీసర్ వేణుగోపాల్ జెడ్పీహెచ్‌ఎస్‌లో భవిత సెంటర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కళా శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


కట్టంగూర్ : యూనిఫాం అందజేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్త మంజుల

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

కేతేపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి అన్నారు. గురువారం కేతేపల్లిలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం దుస్తులను ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. ముందుగా తొలిరోజు పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులతో కలిసి ఆమె పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ హరీష్, ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ఎంపీఓ ఎ.రాజేంద్రప్రసాద్, హెచ్‌ఎం వై.నర్సిరెడ్డి, ఐఈఆర్పీ సునీత, సీఆర్పీ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాలు అందజేత

కట్టంగూర్: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్త మంజుల గురువారం పాఠ్య పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వి.కోటేశ్వరరావు, ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, మాజీ జెడ్పీటీసీలు సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దోరెపల్లి పద్మావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


నల్లగొండ పట్టణంలోని ఆర్పీ రోడ్డులో పాఠశాలకు వస్తున్న విద్యార్థినులు


నల్లగొండ : కతాల్‌గూడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చాక్లెట్లు పంచుతున్న ఉపాధ్యాయులు


నకిరేకల్: చందంపల్లిలో పాఠ్య పుస్తకాలతో విద్యార్థులు


కేతేపల్లి మండల కేంద్రంలోని పాఠశాలలో..

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

రామగిరి(నల్లగొండ): ఆర్టీసీలో కార్మిక సంఘాలను అనుమతించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం టీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) నల్లగొండ రీజియన్ నాలుగో మహాసభ దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అనేకమార్లు రవాణాశాఖ మంత్రికి, ఆర్టీసీ యాజమాన్యానికి వినతిపత్రాలు ఇచ్చినా ప్రభుత్వం నుంచి, ఆర్టీసీ యాజమాన్యం నుంచి ఎలాంటి స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కార్మికులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కోశాధికారి కేఎస్ రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి.రవీందర్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య రీజియన్ అధ్యక్షుడు కందుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో సరస్వతీ పూజ

నల్లగొండ టౌన్: చర్లపల్లిలోని విపస్య స్కూల్‌లో గురువారం పాఠశాల ప్రారంభం సందర్భంగా పాఠశాల చైర్మన్ బండారు ప్రసాద్ ఆధ్వర్యంలో సరస్వతీ పూజ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు మంగళహారతులతో ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. పాఠశాల డైరెక్టర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


సరస్వతీ పూజ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు